# టీ-మీడియా

Digital, tmedia.net.in

www.tmedia.net.in

ANNIVERSARY Celebration

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 132
సంచిక : 247
పేజీలు : 3
శనివారం, మే 23, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN


## మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**టీ మీడియా, మే 21, ఖమ్మం:** జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసీ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో వ్యక్తుల జీవితాలు దుర్భరమవుతాయని, ముఖ్యంగా యువత వీటి బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, యువత, కార్మికులకు విస్తృత స్థాయిలో

మిగతా 3లో



## వైరాలో గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే

- సభ్యత్వ నమోదు ఇన్చార్జి గుండాల కృష్ణ

**టీ మీడియా ,మే 22 ,వైరా :** రానున్న ఎన్నికల్లో వైరా నియోజకవర్గం లో గెలిచేది బిఆర్ ఎస్ పార్టీ నే నని ఆపార్టీ వైరా నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్చార్జి గుండాల కృష్ణ అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు ఇన్చార్జి గా నియమితులైన గుండాల కృష్ణ ను వైరా మాజీ ఎం ఎల్ ఏ బానోత్ మదన్ లాల్ కుమార్తె మనీషా లక్ష్మి శుక్రవారం వైరా నియోజక వర్గ బి ఆర్ ఎస్ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూనియోజకవర్గం లో అందరూ సమన్వయంతో పనిచేస్తూ ముందుకు సాగాలన్నారు. దీనికోసం తాను కృషి చేస్తూ సభ్యత్వ నమోదులోవైరాను అగ్రగామిగా నిలిపేందుకు కృషీ చేస్తానన్నారు. దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసిగి పోయారని రానున్నది బిఆర్ ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను,పథకాలను కూడా

మిగతా 3లో

# సమన్వయంతోనే అభివృద్ధి

## అధికారులు, ప్రజాప్రతినిధులకు కలెక్టర్ దివాకర సూచన

**టీ మీడియా, మే 21, ఖమ్మం :** ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా




మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# జిల్లాను రోల్ మోడల్ తీర్చిదిద్దుదాం

-జిల్లా కలెక్టర్ అంకిత్

- ప్రజా పాలన విజయవంతం: శాసనసభ్యులు కూనంనేని





**టి మీడియా ,మే 22 ,భద్రాద్రి కొత్తగూడెం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో చేపట్టిన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు, ప్రజా సమస్యల పరిష్కార చర్యలపై సమగ్రంగా వివరించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభ దశలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

మిగతా 3లో



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**టి మీడియా ,మే 22 ,మధిర:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఢ విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 10 లక్షల విలువ కలిగిన చెక్కులను మధిర పట్టణ, మండల లబ్దిదారులకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ , మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లులి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు కోట్లాది రూపాయల చెక్కులను మంజూరు చేయించడం ద్వారా అనేక మంది ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు కౌన్సిలర్ బాణావత్ వెంకటరమణ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు కోరంపల్లి చంటి,బాజీ,బండారు నరసింహారావు, నాగబోయిన రామారావు రబ్బాని, మైలవరపు చక్రి కరివేద రాంబాబు, దేవి శెట్టి రంగారావు, శ్రీనిధి అనిల్, కరివేద సుధాకర్, సాలిక సురేష్, తన్నీరు రామకృష్ణ, జమీల్ పాష, , రవి తదితరులు పాల్గొన్నారు.



## వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**టీ మీడియా, మే 22, ఎర్రుపాలెం:** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో ఐకెపి (సెర్ప్) పరిధిలో పని చేస్తున్న వీఓఏలు తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం వీఓఏ జాక్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో పాల్గొని ఎర్రుపాలెం ఐకేపీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 363/2025 అలాగే జీఓ 302/2022 ప్రకారం అమలు చేయాల్సిన పలు అంశాలు ఇంకా అమలులోకి రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముఖ్యంగా వీఓఏ లకు తగిన వేతనాలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.తమ ప్రధాన డిమాండ్లు అయిన నెలకు రూ.20 వేల వేతనం అమలు చేయాలని, తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేసి, అర్హులైన వీఓఏలను సీసీ లుగా ప్రమోట్ చేయాలని, రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, వీఓఏ లకు ట్యాబ్ సౌకర్యం కల్పించాలని, జీఓ 58ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమ్మె చేస్తున్న వీఓఏ లకు ఏపీఓ నాగరాజు, ఈజీఎస్ సిబ్బంది, మండల జీపీఓలు తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షురాలు పడగల కనకదుర్గ, వీఓఏలు శీలం కనకదుర్గ, కొత్తపల్లి రాణి, కోటా హేమలత, కోలా ఏడుకొండలు, పద్మ, జంగా నాగమణి, వేమిరెడ్డి సుజాత, రజిత, జరీనా, ప్రశాంతి, వరలక్ష్మి, లావణ్య, కమల, సరోజిని పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు



**టీ మీడియా, మే 22, రుద్రంపూర్:** గత రెండు రోజులుగా ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో కార్మికుల క్వార్టర్లలో విద్యుత్ వినియోగం అధికమైంది. పెరిగిన లోడ్‌తో పాటు ఎండ తీవ్రత కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శుక్రవారం రుద్రంపూర్ నాలేరియా ప్రాంతంలో ఉన్న పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఏరియా వర్క్‌షాప్ ఎలక్ట్రికల్ సిబ్బంది వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న ఆయిల్ కారణంగా మంటలు మరింత వేగంగా వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. పెద్ద ప్రమాదం తప్పడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

# హాస్పిటల్ వర్కర్ల జిల్లా మహాసభలు

**-తోట రామాంజనేయులు**



**టి మీడియా ,మే 22 ,మధిర** : ఈనెల 25న కల్లూరు మండల కేంద్రంలో జరగబోయే ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న పేషంట్ కేర్ ,సెక్యూరిటీ , శానిటేషన్ వర్కర్స్, సూపర్వైజర్ లా ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. మధిర ఏరియా హాస్పిటల్ లో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించిన మాదిరిగానే కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా ప్రతి నెల ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలన్నారు.. ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు పేషంట్ కేర్, సెక్యూరిటీ శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనం 26,000 గా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టం ప్రకారం నాలుగు పండుగ సెలవులు నాలుగు జాతీయ సెలవులు 20 రోజులకు ఒకటి చొప్పున సంవత్సరానికి 23 ఆర్జిత సెలవులను మంజూరు చేయాలి. చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫామ్ ను ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు నాన్ ప్రాఫిట్ బోనస్ క్రింద మినిమం బోనస్ గా ఒక నెల జీతం చెల్లించాలన్నారు. పీఎఫ్ ఈఎస్ఐలను సక్రమంగా అమలు చేయాలన్నారు. గతంలో టెండర్ పిలిచే సందర్భంలో 100 బెడ్లకు 48 మందిని కేటాయించి బెడ్డుకు 7500 రూపాయలుగా నిర్ణయించడం కారణంగా కార్మికులకు కనీస వేతనం కనీస వేతనం దక్కలేదన్నారు. ప్రస్తుతం పిలిచే టెండర్లను అయినా కార్మికులకు కనీస వేతనం వచ్చేలా కృషి చేయాలి అన్నారు. కార్మికుల సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభను ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు యామాల రాజు, టి పద్మ, మోదుగు రాజశేఖర్, లిఆర్ సురేష్, జి గోపి, బి శాంతిప్రియ, సువాసిని , రాణి, విశ్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## జామాయిల్, మామిడి తోటలు దగ్ధం

**టీ మీడియా, మే 22, ఎర్రుపాలెం:** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజుపాలెం, తాటిగూడెం రెవెన్యూ గ్రామాల్లో గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో జామాయిల్, మామిడి తోటలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వేగంగా వ్యాపించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం ఏడుగురు రైతులకు చెందిన ఆరు ఎకరాల ముప్పై గుంటల జామాయిల్ తోటలు, ఒక ఎకరం ముప్పై గుంటల మామిడి తోట మంటల్లో కాలిపోయాయి. ఈ ఘటనలో జామాయిల్ తోటలకు సుమారు రూ.10 లక్షలు, మామిడి తోటకు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు. అగ్నిప్రమాదం కారణంగా పూర్తిగా ఆర్థికంగా దెబ్బతిన్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి తగిన నష్ట పరిహారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 'అధైర్య పడకండి.. న్యాయం చేస్తాం'

### బాధితులకు కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి భరోసా

**టీ మీడియా, మే 22,ఖమ్మం రూరల్ :** రోడ్డు నిర్మాణంలో ఇండ్లు నష్టపోతున్న బాధితులకు మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తప్పకుండా న్యాయం చేస్తామని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి 30వ వార్డులోని ఆటోనగర్ టూ మద్దులపల్లి రోడ్డు ఏర్పాటు పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆటోనగర్ కాలనీలో రోడ్డు విస్తరణ కారణంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులు తమకు న్యాయం చేయాలని కమిషనర్‌ను వేడుకున్నారు.వారి సమస్యలను విన్న కమిషనర్ స్పందిస్తూ.. ప్రజలు రోడ్డు నిర్మాణానికి సహకరించాలని, బాధితులకు తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆటోనగర్ ప్రారంభం నుండి ఇండ్ల వరకు 40 అడుగులు రోడ్డు నిర్మితమయ్యేలా మంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఇలా చేయడం వల్ల ప్రహరీ గోడలు మాత్రమే పోయే అవకాశం ఉంటుందన్నారు. అందుకు పూర్తి సహకారం కావాలని, అలాగే బాధితులు ఓ మెమరండాన్ని సమర్పించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ధికారులు పాల్గొన్నారు.






## సీతారామ వంతెన సమీపంలో స్కూటీ దగ్ధం

**టీ మీడియా, మే 22, జూలూరుపాడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎండల తీవ్రత నిప్పుల కొలిమిని తలపిస్తుంది. జూలూరుపాడు మండలంలోని తల్లాడ--కొత్తగూడెం ప్రధాన రహదారిపై వినోబానగర్ గ్రామ సమీపంలో ఉన్న సీతారామ ప్రాజెక్టు వంతెన వద్ద ఓ స్కూటీ శుక్రవారం అగ్నికి ఆహుతైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ పట్టణానికి చెందిన దంపతులు స్కూటీపై ఖమ్మం వెళ్లి తిరుగు ప్రయాణంలో మధ్యాహ్న సమయంలో సీతారామ వంతెన వద్దకు చేరుకోగానే వాహనం నుండి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గుర్తించిన వారు అప్రమత్తమై స్కూటీని రోడ్డు పక్కన వదిలేశారు.కొద్ది క్షణాల్లోనే మంటలు ఉద్ధృతరూపం దాల్చి స్కూటీ మొత్తం తగలబడిపోయింది. దట్టమైన నల్లటి పొగ, మంటలు వ్యాప్తి చెందడంతో ప్రధాన రహదారిపై కొంతసేపు వాహన రాకపోకలు స్తంభించిపోయాయి. కాగా ఈ ఘటనకు ఎండల ప్రభావమే కారణమా? లేక వాహనంలో సాంకేతిక లోపమా? అన్నది అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే వాహన యజమానులు అక్కడి నుంచి వెళ్లిపోవడంతో వారి పూర్తి వివరాలు, ప్రమాదానికి అసలు కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. సంబంధిత అధికారులు విచారణ చేపట్టిన తర్వాతే వాస్తవం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి



**టీ మీడియా, మే 22, తిరుమలాయపాలెం :** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం గోల్తాండాలో గుగులోతు మీనాక్షి(30) శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మీనాక్షికి అదే గ్రామానికి చెందిన శివాజీతో 12 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వారికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో భర్త శివాజీకి వేరే మహిళతో అక్రమ సంబంధం ఉందనే విషయమై భార్యాభర్తల మధ్య గత కొంతకాలంగా వివాదం జరుగుతుంది. ఈ క్రమంలో గురువారం ఇద్దరి మధ్య గొడవ జరిగినట్టు గ్రామస్తులు తెలిపారు. శరీరంపై గాయాలు ఉండడంతో ఆమెను హత్య చేసి చీరతో ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## వడదెబ్బతో వృద్ధుడు మృతి

**టీ మీడియా, మే 22, జూలూరుపాడు :** భానుడి భగభగలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరో ప్రాణం గాల్లో కలిసింది. రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రతకు తాళలేక వడదెబ్బతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన మంద గోపయ్య (75) గత రెండు రోజులుగా తీవ్రమైన వడదెబ్బకు గురయ్యాడు. ఎండల ప్రభావంతో ఒక్కసారిగా వాంతులు, విరోచనాలు ప్రారంభం కావడంతో ఆయన శరీరం పూర్తిగా క్షీణించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఆయన కన్నుమూశారు. గోపయ్యకు భార్య సావిత్రమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



## గ్రామ దీపికల ధర్నా

**టీ మీడియా, మే 22, కూసుమంచి:**అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ, గ్రామ దీపికలు ధర్నాకు దిగారు. ఐ కె.పి ( సెర్ప్ ) గ్రామ దీపికలు (వి వో ఏ ) రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా కూసుమంచి మండల గ్రామ దీపికలు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి తమ డిమాండ్స్ నినాదాలతో ధర్నా నిర్వహించారు. తాము ఎంతోకాలంగా మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం సేవలు అందిస్తున్నప్పటికీ, ప్రభుత్వం డిమాండ్స్ పరిష్కరించకుండా తమని చిన్నచూపుగా చూస్తుందని గ్రామ దీపికలు ఆవేదన వ్యక్తం చేశారు. తమని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వర్తింప చేయాలని, అర్హులైన గ్రామదీపికలకు సిసి పదోన్నతి కల్పించాలని, వివో ఏ లకు సాధారణ ,ఆరోగ్య భీమా 20 లక్షల వరకు సౌకర్యం కల్పించాలని, ప్రతి గ్రామ దీపికకు ఖుఎ ను అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 58 జీవోను సవరించాలని డిమాండ్ చేస్తూ, తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని ఈ సందర్భంగా గ్రామ దీపికలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి వో ఏ కూసుమంచి మండల కమిటీ అధ్యక్షురాలు. వి .జయమ్మ ,ఉపాధ్యక్షురాలు ,డి .రజిని ,ప్రధాన కార్యదర్శి .ఎల్. మంగతాయి ,సహాయ కార్యదర్శి. ఎస్కె నసీమా ,కోశాధికారి. గోపే ప్రమీల, గ్రామదీపికలు కన్నెబోయిన రేణుక, కొత్త జ్యోతి, బొంత కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలను ఆదుకుంటున్న నవ దుర్గ యూత్

**టీ మీడియా, మే 22 , కామేపల్లి :**అనారోగ్యం, పేదరికం తో బాధపడుతున్న పలు పేద కుటుంబాలను నవదుర్గ యూత్ ట్రస్ట్ ఆదుకుంటుంది. ఆ కుటుంబాలకు బియ్యం,కూరగాయలు, పండ్లు లాంటి పలు నిత్యవసర వస్తువులు ఉచితంగా అందిస్తూ ఆసరాగా నిలుస్తుంది. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన నవదుర్గ యూత్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల వీరబాబు ఆధ్వర్యంలో పలు పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు.శుక్రవారం కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబాలు వేముల భూదేమ్మ, ఎలుగూరి సైదులు కుటుంబాలకు బియ్యం, కూరగాయలు ,పండ్లు , ఇతర నిత్యవసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల వీరబాబు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.పేద ప్రజలు,అనారోగ్యంతో బాధపడే వారికి అండగా నిలుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలం ఉపేందర్ రెడ్డి, భూక్య శ్రావణ్, మంజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## చలివేంద్రం ప్రారంభించిన మాజీ కార్పొరేటర్లు

**టీ మీడియా ,మే 22 ,ఖమ్మం**

ఖమ్మం నగరంలోని బురహాన్పురం బస్ డిపో రోడ్ నందు గల అయ్యప్ప టెంట్ హౌస్ & క్యాటరింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లని త్రాగు నీరు "చలివేంద్రం" ను 45 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసావు, జక్కుల లక్ష్మయ్య లు ముఖ్య అతిథి గా హాజరై రిబ్బన్ కత్తిరించి చలివెంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో మంచినీరు ఎక్కువగా త్రాగాలని వారు కోరారు. డిపోరోడ్డు లో ప్రజలకు, బాటసారులకు చల్లని నీరు ఉచితంగా అందించడం ఎంతో అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప టెంట్ హౌస్ అధినేత జక్కుల వెంకటరమణ, మారుతీ ఫ్లెక్స్ ఛానల్ యండి వెంకట్, డాక్టర్ గోపాల్,కొపూరి గిరి,జక్కుల రాఘవేంద్ర, శేషు, పులి చిన్ని, కందుకూరి మహేష్, మిల్లు శ్రీనివాస్, నల్లగట్లు మహేష్ బాబు, వీరబాబు,కనకపూడి కృష్ణ, తంగేళ్ల కార్తిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు

అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గంజాయి ,ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో గంజాయి సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సంబంధిత శాఖలన్నీ ప్రణాళికబద్ధంగా సమన్వయంతో పనిచేస్తూ నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. గత సమావేశం నుండి ప్రస్తుత సమావేశం వరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు.ఆర్టీసీ ద్వారా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆర్టీసీ కండక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వస్తువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో గెలిచేది

కొనసాగించలేక చతికిల బడుతుందన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ వైఫల్యాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు లో పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిలారి కిరణ్ కుమార్,సువర్ణ కంటి సిరియాల, మల్లెంపాటి మాధవ రావు,పొట్ల పల్లి వెంకన్న,బానోత్ సైదులు, తేజావత్ రమేష్,తేజావత్ కిరణ్ ,దారగాని శ్రీను, దారగాని రామనాథం, పుప్పాల నరసింహరావు,పుప్పాల వెంకటేశ్వర్లు, జడ మల్లేష్, జడ కళ్యాణ్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

**వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజు**

**టీ మీడియా, మే 22, అశ్వారావుపేట**

అశ్వారావుపేట పోలీసులు, భద్రాద్రి కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో రూ.1.50 కోట్ల విలువైన 300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, అంతర్రాష్ట్ర అక్రమ రవాణా ముఠాకు చెందిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇదే విషయాన్ని ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారి రోహిత్ రాజు ఆదేశాలు, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ సూచనల మేరకు మే 21 న అశ్వారావుపేట ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజస్థాన్ రిజిస్ట్రేషన్ RJ 06 CD 9546 మారుతి బాలెనో కారు, RJ 51 GA 0464 టాటా లారీని ఆపి తనిఖీ చేయగా భారీగా గంజాయి బయటపడింది. బాలెనో కారులో 10 కిలోల చొప్పున 5 ప్యాకెట్లు, టాటా లారీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రహస్య చాంబర్‌లో 10 కిలోల చొప్పున 25 ప్యాకెట్లు గుర్తించారు. మొత్తం 30 ప్యాకెట్లలో ఉన్న 300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దానిని రాజస్థాన్‌కు తరలించి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నించినట్లు వెల్లడించారు. ఈ కేసులో పోలీసులు రెండు వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు, 300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్డీపీఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు ఎస్పీ తెలిపారు.



## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాంరెడ్డి వెంకటరెడ్డి

**83వ జయంతి కార్యక్రమం**

**టీ మీడియా ,మే 22 ,కామేపల్లి:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా హృదయ నేత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు రాంరెడ్డి వెంకటరెడ్డి అని, వారిని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు రాంరెడ్డి 83వ జయంతి సందర్భంగా లింగాల క్రాస్ రోడ్ లోని రాం రెడ్డి వెంకట రెడ్డి విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి రామనాథం, రాయల లక్ష్మయ్య, గ్రామ సర్పంచులు జి రెడ్యా జి భాషా, ఉప సర్పంచులు మేకల మల్లికార్జునరావు కొమ్మినేని శ్రీనివాసరావు, యడ్లపల్లి బాబు, ఆర్. కోటేశ్వరరావు, సుమన్ కోటి, అంబడిపూడి సత్యం, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య పాటిబండ్ల ప్రసాద్ , బాదావత్ నాగరాజు, ఐతన బోయిన విట్టల్ రావు, ఉప్పుగండ్ల భద్ర రావు, దుద్దుకూరు నాగేశ్వరరావు పోట్ల శ్రీకాంత్, ఏపూరి మల్లయ్య సింగం వెంకన్న మాజీ ఎంపీపీ రాందాస్, బానోతులాల, పుచ్చకాయల అప్పారావు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు పాలకవర్గ సభ్యులు, రాంరెడ్డి వెంకట రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాను రోల్ మోడల్ తీర్చిదిద్దుదాం

గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు తెలిపారు.గ్రామపంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీల స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని అన్నారు . అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా పని చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమన్నారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు .ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## ఏన్కూర్‌లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**టీ మీడియా, మే 22, ఏన్కూర్**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్న కూలీలతో పాటు సంబంధిత అధికారులతో ఆమె మాట్లాడి, కూలీల పనితీరును, పనులు జరుగుతున్న విధానాన్ని నిశితంగా పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీల సౌకర్యార్థం పనుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఏన్కూరు ప్రాంతం ప్రస్తుతం రెడ్ జోన్ పరిధిలో ఉన్నందున, కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయాన్నే త్వరగా పనులను ముగించాలని సూచించారు.